# కర్నూలు | నంద్యాల వార్త

2 జనవరి , 2024 మంగళవారం పేజీలు 4


# ప్రజలకు.. మెరుగైన వైద్యసేవలు అందించాలి

**కర్నూలు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మినిస్ట్రీస్ స్టాఫ్ మరియు వైద్యులతో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లా డుతూ ఆసుపత్రి సిబ్బందికి బ్రెయిన్ మరియు హార్ట్ మాదిరిగా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో క్యాజువాలిటి, ఎఎంసి పలు విభాగాలకు ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. ఎఎంసి విభాగంలో అన్ని విభాగాల సూపర్ స్పెషాలిటి అసిస్టెంటు ప్రొఫెసర్లను నెల రోజుల పాటు డ్యూటి రోస్టర్ వేసినట్లు అయా విభాగాలకు సంబంధించిన వైద్యులు వారికి సంబంధించిన అయా పెషెంట్లను చూసి ట్రీట్‌మెంటు అందించాలని వారికి అదేశించారు. గైనిక్,రెడియాలజి డిపారు ్టమెంటుకు సంబంధించిన ఇద్దరు అసిస్టెంటు ప్రొఫెసర్లు కూడ అందుబాటులో ఉండేలా అదేశాలు జారీచేశారు. ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకులో అసిస్టెంటు ప్రొఫెసర్, సీనియర్ పిజి అందుబాటులో ఉండేలా వారికి అదేశాలు జారీచేశారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి,



డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఎడి అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఓ శైలజా, అకౌంటెంట్‌లు కుమారసా ్వమి, లతీఫ్ మినిస్ట్రీస్ స్టాఫ్ పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి.. కలిసికట్టుగా పనిచేద్దాం

**- జిల్లా కలెక్టర్**



**నంద్యాల, జనవరి 01, ప్రభాతవార్త:** నూతన సంవత్స రంలో నంద్యాల జిల్లా అభివృద్ధికి సమన్వ యంతో కలిసికట్టుగా పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమున్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్ఓ పుల్లయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కేక్‌ను కలెక్టర్ కట్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి, ప్రజల అభీష్టానికి అనుగుణంగా కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు నిచ్చారు. అలాగే జేసీ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ టి,రాహుల్‌కుమార్ రెడ్డిని రెవెన్యూ, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.3000కు పెన్షన్ పెంపు - జిల్లా కలెక్టర్ డా.సృజన

- వైయస్సార్ పెన్షన్ కానుకతో లబ్ధిదారుల్లో ఆనందం
- ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు



**రాష్ట్రంలో అమలు అవుతున్న.. వైయస్సార్ పెన్షన్ కానుకను రూ.3వేల కు పెంచడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన తెలిపారు. 2024 జనవరి నుండి ఈ పెంచిన పెన్షన్ అమలులోకి వస్తుందన్నారు. రాష్ట ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రాష్ట్రంలో జరిపిన పాదయాత్రలో పెన్షన్ పెంచడంపై హామీ ఇచ్చారన్నారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు రూ.1000 ఉన్న పెన్షన్ ఇప్పుడు రూ.3000లకు పెంచడం జరిగిందని కలెక్టర్ వివరించారు.**



**కర్నూలు, జనవరి 01, ప్రభాతవార్త :** డిసెంబర్ 2018 డిసెంబర్ వరకు కేవలం రూ.1000 మాత్రమే పెన్షన్‌గా అందించేవారన్నారు. 2019 జనవరి నుంచి ఆ పెన్షన్ రూ.2000కు పెంచారని తెలిపారు. 2019 జూన్ నుండి అదే పెన్షన్‌ను రూ.2250కి పెంచారని తెలిపారు. 2021 డిసెంబర్ నుంచి ఆ పెన్షన్ మొత్తాన్ని 2500కు పెంచినట్లు ఆమె గుర్తు చేశారు. అదే క్రమంలో 2022 డిసెంబర్ నుండి రూ.2750 పెన్షన్ అందిస్తున్నారని చెప్పారు. ఇక తాజాగా 2023 డిసెంబర్ నుంచి ఆ పెన్షన్ మొత్తాన్ని రూ.3000కు పెంచినట్లు కలెక్టర్ డా.సృజన వివరించారు. గతంలో 1000 రూపాయల పెన్షన్ ఉన్నప్పుడు ప్రభుత్వం జిల్లాలో కేవలం రూ.28.42 కోట్లు మాత్రమే చెల్లించేదన్నారు. తాజాగా రూ.3000 పెన్షన్ అందిస్తున్న సమయంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో రూ.73.44 కోట్లు ప్రతినెల పెన్షన్ల రూపంలో అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. వైయస్సార్ పెన్షన్ కానుక పథకం ద్వారా పెన్షన్ మొత్తాలను పెంచడమే కాక పెన్షన్ తీసుకునే లబ్ధిదారుల సంఖ్య కూడా పెంచారని వివరించారు. కర్నూలు జిల్లాలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3374 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నారన్నారు. దీంతో కర్నూలు జిల్లాలో పెన్షన్ తీసుకుంటున్న మొత్తం లబ్ధిదారుల సంఖ్య2,45,278కి చేరిందని ఆమె తెలిపారు. పెంచిన పెన్షన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈనెల 3వ తేదీన కాకినాడ నుంచి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. అదే సందర్భంలో కర్నూలు జిల్లాలో శాసనసభ్యులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈనెల 3వతేదీ నుంచి కొత్త పెన్షన్ల పంపిణీని పండుగ కార్యక్రమంలో జరిపించడానికి ప్రణాళికలు రూపొందించామని కలెక్టం డాక్టర్ సృజన తెలిపారు. 3వ తేదీ కల్లూరు, హాలహర్వి, మంత్రాలయం, గూడూరు రూరల్, ఎమ్మిగనూరు రూరల్, గూడూరు అర్బన్, తుగ్గలి, ఎమ్మిగనూరు అర్బన్, ఆలూరు, వెల్దుర్తి ,ఆదోని, ఓర్వకల్ మండలాలలో కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. 4వ తేదీ పత్తికొండ, కర్నూలు, నందవరం, కోడుమూరు, హోళగుంద, కోసిగి మండలాల్లో కార్యక్రమాలు ఉంటాయన్నారు. 5వ తేదీ చిప్పగిరి, పెద్దకడబూరు, సి.బెళగల్, గోనెగండ్ల, ఆస్పరి, క్రిష్ణగిరి మండలాలలో పెంచిన పెన్షన్ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులు నిర్వహిస్తారన్నారు, ఇక చివరగా 6వ తేదీ కౌతాళం, కర్నూలు రూరల్, మద్దికేర, దేవనకొండ మండలాలలో ఈ కార్యక్రమాలను పండుగలాగా స్థానిక శాసనసబ్యులు ప్రజాప్రతినిధులు నిర్వహిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నూతన సంవత్సరంలో.. కలిసికట్టుగా పని చేద్దాం..!

- : అధికారులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్
- : జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు, సిబ్బంది



**కర్నూలు, జనవరి 01, ప్రభాతవార్త :** 2024 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసికట్టుగా పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.జి. సృజనను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు, పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, ప్రజలు మెచ్చే రీతిలో సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యను కలిసి రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.










# నూతన సంవత్సర వేడుకల్లో మునిగితేలిన రాజకీయ పార్టీల శ్రేణులు

- ఆర్థిక మంత్రి బుగ్గన ఇంటికి తరలివచ్చిన అశేష జనవాహిని
- సందడి సందడిగా కనిపించిన టీడీపీ,ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఇళ్లు





**బేతంచెర్ల, జనవరి1, ప్రభాతవార్త:** ఆంగ్ల నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకుని జరిగిన వేడుకల్లో రాజకీయ పార్టీల శ్రేణులు ఉత్సాహంగా, ఉల్లాసంగా కేరింతలు కొడుతూ మునిగితేలాయి.సోమవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మధ్యాహ్నం నుండి ప్రజలకు,పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండడంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మండలంతోపాటు పలు శాఖల అధికారులు,రాజకీయ నాయకులు,సామాన్యులు సైతం క్యూ కట్టారు.అలాగే టీడీపీ నాయకుల ఇళ్ల వద్ద ఆ పార్టీ శ్రేణులతోపాటు వారి వారి అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలిరావడం జరిగింది.ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ఎంపిపి నాగ భూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డిలతోపాటు వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే తహసీల్దార్ నరేంద్రనాద రెడ్డి, సీఐ ప్రీతమ్‌రెడ్డి,ఎంపిడివో వెంగన్న,ఇతర మండల స్థాయి అధికారులతోపాటు జిల్లాస్థాయి అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని వివిధ పంచాయతీల సర్పంచ్‌లు,ఇతర ప్రజాప్రతినిధులు ఆర్థిక మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందులో భాగంగా పలు ఉత్సాహవంతులు గజమాలలను క్రేన్‌ల ద్వారా మంత్రికి వేసి అభిమానాన్ని చాటుకున్నారు.టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి,పోలూరు రాఘవరెడ్డిలకు అలాగే టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,ఇతర నాయకులకు టీడీపీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వీరు కూడా క్రేన్‌ల ద్వారా గజమాలలను వారి వారి అభిమాన నాయకులకు వేసి వేడుకలను జరుపుకున్నారు. సామాన్యులు,యువకులు సైతం వారి వారి పరిధుల్లో కేక్‌లను కట్ చేసుకుని నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం జరిగింది.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ప్రీతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ శివశంకర్ నాయక్,సిబ్బంది పర్యవేక్షించారు.

## కోలాహలంగా.. న్యూ ఇయ్యర్ వేడుకల సంబరాలు..!

**- నేతల ఇళ్ల దగ్గర సందడే.. సందడి**

**నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో సోమవారం న్యూ ఇయ్యర్ వేడుకలు కోళాహలంగా జరిగాయి. మండల కేంద్రమైన కోడుమూరులో గత రాత్రి నుంచే కొత్త సంవత్సర వేడుకలు ఎంతో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకల్లో చిన్నారుల నుంచి నేటి యువతరంతో పాటు వయోభారం పైబడిన వారు కూడా కొత్త సంవత్సర సంతోషాలను ఒకరినొకరు పంచుకుంటూ వారంతా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కోడుమూరు పట్టణంలో ఉదయం నుంచి రాత్రి వరకూ కూడా ఈ వేడుకలు ఎంతో సరదాగా ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి విడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇలాగే ఏడాది పాటు ఆనందోత్సవాలతో సంతోషాలు జరుపుకోవాలనే కోరికలతో ప్రజలంతా ఎంతో సరదాలతో న్యూ ఇయ్యర్ సంబరాలను జరుపుకున్నారు.**


• వివరాలు 2లో




**కోడుమూరు,జనవరి 1, ప్రభాతవార్త : నేతల ఇళ్ల దగ్గర సందడే..సందడి:** కొత్త సంవత్సర వేడుకలతో ఊరూరా.. ప్రజలంతా సంబరాల్లో మునిగి తేలారు. ఇదే వేడుకల కళ ఆయా రాజకీయ పార్టీల నేతల ఇళ్ల దగ్గర కూడా న్యూ ఇయ్యర్ వేడుకల సందడి కనిపించింది. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ నేతలు, నాయకులు ,కార్యకర్తలు ఈ వేడుకలను ఎంతో సందడి చేసుకున్నారు. అంతే గాక ఈ వేడుకలు ఆయా రాజకీయ పార్టీల నేతలకు జనాకర్షనకు వేదికలుగా మారాయని కూడా చెప్పవచ్చు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లా కేంద్రంలో ఉండే నేతల ఇళ్ల దగ్గరకు వచ్చే పార్టీ శ్రేణుల తాకిడితో అక్కడంతా కిక్కరిసి పోయ్యాయి. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి ఆయా

## నంద్యాలలో ఘనంగా.. నూతన సంవతర వేడుకలు



**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్తప్రతినిధి** జిల్లా కేంద్రమన నంద్యాలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు ఇళ్ల వద్ద అబిమానులు కిక్కిరి పోయారు.అందులో బాగంగా జిల్లా కలెక్టరు మనజీర జిలానీ సామూన్ అఫీసు వద్ద అదికారులు ప్రజాప్రతినిదులు క్యూకట్టారు అందులో బాగంగా డిటిఓ శివారెడ్డి కలెక్టరు మొక్కతో శుబాకాంక్షలు తెలిపారు అలాగే ఎమ్మెల్సీ ఇస్సాకు బాషా కలెక్టరు, జేసికి శుబాకాంక్షలు చెప్పారు. అలాగే యంపి పోచా బ్రహ్మానందరెడ్డి ఇంటి వద్ద ఏడు నియోజ్కవర్గాల నుండి వచ్చిన అబిమానులతో అ వీది అంతా సందడిగా మారింది, అలాగే ఎంఎల్ఎ శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి ఇంటి వద్ద అబిమానులు బారులు తీరారు.



మద్యాహ్నము వరకు క్యూలైనులో ఉండి తమ అబిమాన నాయకుడికి శుబాకాంక్షలు చెప్పారు.





## ఎన్నికల వేళాయే..నియోజకవర్గంలో ప్రముఖుల సందడి..!

- : వైసిపి పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి అభినందనలు తెలిపిన ప్రజానీకం
- : మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అధిక సంఖ్యలో తరలి వచ్చిన ప్రజాభిమానం





**ఆత్మకూరు జనవరి1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో అడుగు పెట్టిన నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల వేళాయే.. సమయం అసన్నం కావడంతో నియోజక వర్గంలో ప్రముఖుల సందడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అభినందనలు తెలియజేసేందుకు నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు, అభిమానులు, ఉద్యోగులు ప్రముఖ వ్యాపార వేత్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్దఎత్తున్న తరలి వచ్చి మాజీ ఎంఎల్ఏ బుడ్డాకు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేశారు. అనంతరం వైసిపి పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి అభినందనలు తెలియజేసేందుకు నియోజక వర్గంలో వెలుగోడు, బండి ఆత్మకూరు, మహనంది, శ్రీశైలం, ఆత్మకూరు మండలాల నుంచి


2లో


## తెదేపా గెలుపే.. ధ్యేయంగా పనిచేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే భూమా**



**నంద్యాల టెక్కె, జనవరి 01, ప్రభాతవార్త:** ఈ సైకో ప్రభుత్వం నుండి ప్రజలను విముక్తి కలిగించేందుకు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరం పనిచేద్దామని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భూమా బ్రహ్మానందరెడ్డిని ఆయన నివాసంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులతో పాటు పెద్దఎత్తున యువకులు, అభిమానులు పెద్దఎత్తున కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఉద్యోగులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. జగన్ పాలనపై ప్రతి ఒక్కరు విసుగు చెందారని ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు ఇంటికి పంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపి చంద్రబాబును ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు.

## ఇతరులకు సహాయం చేద్దాం క్రీస్తు బాటలో నడుద్దాం



**నంద్యాల, జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి** నూతన సంవత్సరం అంటే ఏదో ఒక మంచి పని చేసి పాతదానికి స్వప్తి పలికి చేతనైనంతా సహాయం చేసిక్రీస్తు బాటలో నడుద్దామని యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి పిలుపు నిచ్చారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని అదివారం అర్ధరాత్రి స్థానిక చర్చిప్రార్థనలో యంయల్ఎ శిల్పారవి పాల్గొన్నారు. ఈసంద ర్భంగా చర్చి పెద్దలు ఫాదరులు యంయల్ఎకు సాదర స్వాగతము పలికారు. ఇందులో బాగంగా చిన్నారులు శిల్పారవికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం అయన సందేశం ఇస్తు ఏసుక్రీస్తు మానవాలి కోసం తన ప్రాణాన్ని అర్పించి వారి పాపకులకు పరిహారముగా తాను బలి అయ్యాడని అందుకే మనం కూడా చేతనైతె ఇతరులకు సహాయం చేద్దాం కాక పోతే చేతులు ముడుచుకుని ఉందామని యంయల్ఎ శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. బైబిల్ అదారముగా నాడు మహా గజ దొంగ అయిన బరబా నాతో చెయ్యి కులుపు ఈ రాజ్యము ఏలుదామని క్రీస్తును కోరగా అయన బరబా నా రాజ్యం వేరు నీరాజ్యం వేరు నీ కొరకు నా ప్రాణము అర్పిస్తాను తప్పనీతో చెయ్యి కలిపి మనుషులకు హానీ చెయ్యని చెప్పారు.అందులో బాగంగా మానవుల పాపములకు కొరకు క్రీస్తును శిలువ వేయుసమయంలో నాటి న్యాయ మూర్తి పిలాతు అనవాయితో ప్రకారము పండుగ రోజున ఒక ఖైదీని విడుదల చేయడము అనవాయితీ ఉందని అందులో బాగంగా ఏ నేరము గజదొంగ అయిన బరబ్బాను విడుదల చేయ్యాలా, ఏ నేరము చెయ్యని ఏసుక్రీస్తు కావాలో కోరుకోవాలని నాటి యూదులను కోరగా బరబ్బా కావాలని కోరుకున్నారు.అందుకే నాడు అయన నీ కొరకు ప్రాణాలైన ఇస్తాను అన్న మాటను ఈవిదముగా నేరవేర్చుకున్న క్రీస్తు బాటలో మనందరము సాగాలని సందేశము ఇచ్చారు.అందుకే మీరు ఇచ్చిన ఈ పదవిలో చేతనైనంతా సహాయం చేస్తానని చెప్పారు.



# వెల్దుర్తి మండలంలో ఘనంగా నూతనసంవత్సర వేడుకలు

**- ఆయా పార్టీల ప్రముఖులను కలిసిన నాయకులు....**



**వెల్దుర్తి, జనవరి1, ప్రభాతవార్త**

వెల్దుర్తి మండలంలో చిన్నారులను మొదలుకొని వృద్దుల దాకా నూతనసంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిని పత్తికొండ వైకాపా కార్యాలయంలో, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డిని మండలంలోని చెరుకులపాడు గ్రామంలో అన్ని గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అన్ని వర్గాల నాయకులు, మైనారిటీ నాయకులు కలిసి గజమాలలు వేసి, పూలబోకెలను అందించి, పూలమాలలు వేసి నూతనసంవత్సర శుభాకంక్షలు తెలిపి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ఫ్యాక్షన్‌ను గత నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఎక్కడా ప్రోత్సహించ లేదన్నారు. తన భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిరుపేదలకు అన్ని రకాల మౌలికవసతులు కల్పించానన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధి చేసి చూపించామన్నారు. తనను కలిసిన వారందరికి పత్తికొండ నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధితో పాటు శాంతిని కోరుకునే వారికే మరోసారి ప్రజలు పట్టం కట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో అల్లుగుండు శ్రీరాంరెడ్డి, ఎస్.బోయినపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, జి.యస్. ఆరిఫ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడును మిత్రులు, సొసైటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**-సిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు...**

వెల్దుర్తి పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు పి.చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌లు ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్, ఇంటెలిజెన్స్ సూర్యప్రకాష్, పోలీస్‌సిబ్బంది, హోంగార్డులు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డిని కలుసుకొని పూలబోకె అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఐ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఆటోయూనియన్ నాయకులు సైతం వారికి శుభాకంక్షలు తెలిపారు.

**– ఆయా పార్టీల ప్రముఖులను, గ్రామపెద్దలను కలిసిన నాయకులు....**

వెల్దుర్తి పట్టణంలో గ్రామనాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి బొమ్మనదశరథ రామిరెడ్డి, కాంట్రాక్టర్ యల్లనాగిరెడ్డి, మాజీ బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనసుబ్బారెడ్డి, ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డిని, బొమ్మిరెడ్డిపల్లిలో గ్రామ నాయకులు సుబ్బరాయుడులను, తెదేపా కార్యాలయంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బల రాంగౌడ్‌ను పార్టీ కార్యకర్తలు, వారి అభిమానులు కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ దంపతులను వారి అభిమానులు ఆయన ఇంట్లో గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని యస్.బోయినపల్లిలో గ్రామ నాయకులు యన్.కాంతారెడ్డిని, యల్.నగరంలో మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డిని, వైకాపా యువనాయకులు యన్.అశోక్‌కుమార్ రెడ్డిని వారి అభిమానులు, గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలుసుకొని పూలమాల వేసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. అభిమాన నాయకుల చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు.

## ఎన్నికల వేళాయే..నియోజకవర్గంలో ప్రముఖుల సందడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్లు, వాలంటీరులు, సచివాలయ ఉద్యోగులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల అధికారులు, వ్యాపార వేతలు పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా నివాసంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రసీదుకు అభినందనలు తెలియజేసేందుకు పట్టణ ప్రజలు, కౌన్సిలర్లు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి ప్రత్యేక పూలపూష్పాలతో, దుశ్సాలవలతో ప్రత్యేక అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మాజీ హాజ్‌కమిటి ఛైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ ఆద్వర్యంలో ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన శిభిరానికి మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అభినందనలు తెలియజేయడం జరిగింది. నూతన సంవత్సర వేడుకలో మండల అధికారులు ఎంపిడిఓ మోహన్‌కుమార్, తహాశీల్దార్ ఉమారాణి, ఆర్‌డిఓ దాసు, మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, డిఎఫ్ఓ ఆలెన్‌చాంగ్ తేరాన్, పలువురు ప్రముఖులతో నూతన సంవత్సర వేడుకల సందడి అధికంగా నెలకొన్నడంంతో గత నాలుగేళ్లలో ఎప్పుడు లేని విదంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి అత్యదిక సంఖ్యలో ప్రజలు తమ అభిమానంను చాటుకునేందుకు మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దగ్గరకు వచ్చి ప్రత్యేకాభినందనలు తెలియజేశారు.

## కోళాహళంగా.. న్యూ ఇయ్యర్ వేడుకల సంబరాలు..!




**(మొదటి పేజీ తరువాయి ) :** రాజకీయ పార్టీలకు చెందిన గ్రామ స్థాయి నుంచి మండలం, నియోజకవర్గ స్థాయి వరకు ఉన్న పార్టీ శ్రేణులంతా కర్నూలుకు తరలివెళ్లారు. అంతే గాక వీటికి తోడు వచ్చే ఎన్నికల్లో బరిలో దిగే ఆశావహులకు ఇదోక సువర్ణావకాశంగా మారిందని చెప్పవచ్చు. కాగా ఇక్కడి వారంతా అధిక శాతం కోట్ల కుటుంబానికి చెందిన నేతలను ప్రతి ఏటా కలుసుకోవడానికి వెళ్లి వారికి న్యూ ఇయ్యర్ వేడుకలను తెలుపుకోవడం తెలిసిందే. అందుకే ఈ ఏడాది కూడా ఒక పక్క న్యూఇయ్యర్‌తో పాటు ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడడంతో వేడుకలు అంతటా అబ్బుర పర్చాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త ,కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, సినియర్ రాజకీయ నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి ఇళ్ల దగ్గర ఆయా రాజకీయ పార్టీల శ్రేణులు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, కోట్ల కుటుంబ అభిమానులు, శ్రేయోభిలాషులు అంతా నేతల ఇళ్ల దగ్గరకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవకుమార్, మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీ ఇళ్ల దగ్గర కూడా న్యూ ఇయ్యర్ వేడుకల సంబరాలు కనిపించాయి. ఇక పోతే కోడుమూరు అసెంబ్లీ స్థానంను ఆశించే వైకాపా ఆశావహులు సి.హెచ్ మద్దయ్య, సంద్య విక్రమ్‌కుమార్ కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ టిక్కెట్‌ను ఆశించే నేషపోగు కిరణ్మయి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంటికి వెళ్లి న్యూ ఇయ్యర్ వేడుకలను తెలుపుకుఉన్నారు. ఏది ఎద్దైతేనేం న్యూ ఇయ్యర్ వేడుకలు సంబరాలు గత ఏడాది కంటే ఈ ఏడాది ఎంతో ఘనంగా జరిగాయి.

## పగిడ్యాలలో నూతన సంవత్సర వేడుకలు



**పగిడ్యాల, జనవరి 1,ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, ఎంపిడిఓ బివి.రమణకు సిబ్బంది బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాలశేషన్న, మండల విస్తరణఅధికారి నాగేంద్రయ్య, సూపరింటెండెంట్ నాగరాజు, పంచాకతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, వెంకటేష్, సమతయశోధర, యాదవ్, వీరన్న యాదవ్, మండల అభివద్ధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వానికి కోలాటాలతో నిరసన తెలిపిన అంగన్వాడిలు

**పగిడ్యాల, జనవరి 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్ ఆండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా కోలాటాలతో అంగన్వాడీలు తమ నిరసనను తెలిపారు.



తమ సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ 20రోజులు నిరవదిక సమ్మె, ర్యాలీలు, భిక్షాటన, అందోళనకార్యక్రమాలు చేపట్టినా ఫలితంలేకపోవడంతో 21వరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాటాలతో నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టవలసిన దుస్థితి నెలకొందనీ వారు అసహనం వ్యక్తం చేశారు. 21రోజులైనా ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమనీ, న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్చలకు పిలిపించి కనీసవేతనం రూ.26000లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నా య్యయమైన డిమాండ్స్ పరిష్కరించాలన్నారు. .సమస్యలను పరిష్కరించనిచో అందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామనీ హెచ్చరించారు. 3వతేదీన కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు, జనవరి 1వతేదీ సిఎంకు జ్ఞానోదయం కలిగి ఈ రోజైనా అంగన్వాడీల వేతనాల గురించి ప్రకటనచేయాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, నారాయణమ్మ, కైరూన్‌బీ, పద్మావతి, సునీత, లక్ష్మి అంగన్వాడి వర క్కర్స్ అండ్ హెల్ఫర్స్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై కక్షసాదింపుతోనే రాజకీయం

**: నేను తప్పుచేసిన్నట్లు నిరూపిస్తే ఉద్యోగం నుంచి తప్పుకుంటా**

**: గ్రామ సర్పంచ్ ద్వారనే అభివృద్ధి పనులు**

**: నా పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదు**

**: పంచాయతీ కార్యదర్శి బాలునాయక్**



**ఆత్మకూరు జనవరి1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బాలునాయక్‌పై కక్ష్యసాదింపుతోనే అందరు గ్రామంలో రాజకీయం చేస్తూ నేను తప్పుచేసిన్నట్లు ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాలను చేయడం సరైంది కాదని పంచాయతీ కార్యదర్శి బాలునాయక్ సోమవారం జాతీయ వార్త దినపత్రికలో వెలువడిన కథనానికి స్పందించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో కొందరు డప్పు కళాకారులు, చర్మకారుల దగ్గర పెన్షన్ డబ్బులు వసూలు చేసుకోని అధికారులు పేర్లు చెప్పి తప్పుడు ఆరోపణలు చేయడం సరైందికాదన్నారు. మరో నాయకుడు పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా ఇంటికి కుళాయి వేసుకోవడంతో పన్నుకట్టండి అని ప్రశ్నించినందుకు నాపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గ్రామంలో ఏ అభివృద్ధి పనిచేసిన గ్రామ సర్పంచ్ ద్వారనే చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనవసరంగా నాపై కక్ష్యసాదింపు రాజకీయం చేస్తే గ్రామంలో కొందరు నాయకులు చేస్తున్న వెకిలి చేష్టాలపై మానవ హాక్కుల కమీషన్‌కు పిర్యాదు చేస్తానన్ని ప్రభావార్తతో వెల్లడించారు.

## అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియు అధ్యక్షుడు సంఘీబావం

**కోడుమూరు, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవదికంగా చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 21వ రోజుకి చేరుకుంది. ఈ మేరకు కోడుమూరులో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మెలో జిల్లా సిఐటియు అధ్యక్షుడు రాధాకృష్ణ పాల్గొని వారి సమ్మెకు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల ఆందోళన నుద్దేశించి ప్రసంగించారు. నూతన సంవత్సరంలో అందరూ ఎంతో ఆనందంగా గడుపుకోవాల్సిన రోజున వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వల్ల అంగన్‌వాడీలు రోడ్డుపై కూర్చుని ఆందోళన చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఇలాంటి నిరసన కార్యక్రమాలు ఇప్పటి వరకు ఎప్పుడూ జరుగలేదన్నారు. గత 21 రోజుల పాటు నిరవధికంగా కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళనపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంత వరకు స్పందన చూపడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలో రావడానికి చూపిస్తున్న శ్రద్ధ అంగన్‌వాడీల సమస్యలపై ఏ మాత్రం చూపడం లేదని వాపోయ్యారు. అందుకే వచ్చే ఎన్నికల్లో వైకాపాకు అంగన్‌వాడీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి నేడు అధికారంలో రాగానే మాట తప్పాడని అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం అంగన్‌వాడీలపై అనుసరిస్తున్న మొండివైఖరిపై కోడుమూరు మండలంలోని అంగన్‌వాడీలు, హెల్పర్లు ఆందోళనకు ముందుకువచ్చారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చే వరకు ఈ ఆందోళనను మిరమించేది లేదని ఆందోళనకారులు తెగేసి చెబుతున్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరింతే వరకు ఈ ఆందోళనను కొనసాగిస్తామని అంగన్‌వాడీలు ఏ మా త్రం తగ్గేది లేదని తేగేసి చెబుతున్నారు. ఇందులో భాగమే అంగన్‌వాడీలు రోజుకో విధంగా విన్నూత్న పద్దతులతో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ ఆందోళనల్లో బాగంగా అంగన్‌వాడీలు వేపాకు చేత్తోపట్టుకొని అమ్మవారిగా అవతారమెత్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొండి వైఖరి విడిచి పెట్టి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గఫార్‌మియ్యా, వీరన్న, అంగన్‌వాడీల యూనియన్ నాయకులు విజయభారతి, సూలమ్మ, అరుణ, ఫాతిమ్మ, హైమావతి, భాగ్యమ్మ, రిజియా తదితరులు పాల్గొన్నారు.

## గుండం శేషిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు



**బనగానపల్లెరూరల్, జనవరి1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారి శ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డికి వైసీపీ పార్టీ శ్రేణులు సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పూలమాలవేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గుండం శేషిరెడ్డిచే కేక్‌కట్ చేయించి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు గుండం శేషిరెడ్డి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. అదే విధంగా వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని తద్వారా రైతులు సుభిక్షంగా ఉంటారని ఆయన భగవంతుడిని కోరుకున్నారు. అదే విధంగా ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టఐశ్వర్యాలతో, వారి వారి వ్యాపారాలు సమృద్ధిగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార క్రమంలో పలుకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

**జూపాడుబంగ్లా, జనవరి 1,ప్రభాతవార్త**

పట్టణాలకే పరిమితమైన నూతన సంవత్సర వేడుకులు నేడు గ్రామీణ ప్రాంతాల్లోని వీధివీధిన వేడుకలు జరుపుకోవడం విశేషం. మండలంలోని వివిధ గ్రామాల్లో 2024 నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో యువతీయువకుల కేరింతలు మిన్నంటాయి. మద్యం ప్రియులు మోటర్‌సైకిళ్ళ పై పురవీధులో సంచరిస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం కుల, మతాలకు అతీతంగా వయోభేదం లేకుండా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఇంటింటికి అయోధ్య రాములవారి అక్షింతల పంపిణీ

**కొత్తపల్లి, జనవరి1, ప్రభాతవార్త :** జనవరి 22 వ తేది అయోధ్యలో ప్రతిష్ట కానున్న శ్రీరామ మందిరం నుంచి అక్షింత పూజలు అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు, ప్రతి ఇంటికి పంపించడంలో భాగంగా సోమవారం బహులపంచమి సమరసత సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ మల్లెల హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నాగంపల్లి, జడ్డువారిపల్లె, ఎర్రమఠం గ్రామాలలో అయా గ్రామాల పెద్దలు, గ్రామస్తులు, చిన్నారులు గ్రామ శివారుల నుంచి శ్రీరాముల వారి గుడి వరకు రామకీర్తనలతో ఘన స్వాగతం పలికారు. జై శ్రీరామ్ నినాదాలతో భాజా, భజంత్రీల నడుమ గ్రామాలలో ఇంటింటికి అక్షింతలు అందజేయున్నట్లు అయా గ్రామాలపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ ధర్మప్రచారక్ సింగారపు రాజేష్, రాజగోపాల్ రెడ్డి, మారెన్న, రాధకృష్ణరెడ్డి, , సతీష్ అయాగ్రామాల ప్రజలు, భజనభక్తులు పాల్గొన్నారు.



## రోడ్డుపై ఆటపాటలతో నిరసన తెలియజేసిన అంగన్‌వాడీలు

**– 21వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె**



**ఆదోనిలీగల్, జనవరి01, ప్రభాతవార్త;**

గత 21 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరుకుంది. రోడ్డుపై అంగన్‌వాడీలు ఆట పాటలు ఆడుతూ ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సీఐటీయూ నాయకులు మహానందరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష , విజయ్, కాంగ్రెస్ నాయకులు లోకేష్, అంగన్‌వాడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షపై సమీక్ష

**గడివేముల, జనవరి01, ప్రభాతవార్త;** జిల్లావ్యాప్తంగా రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం అడిషనల్ డీహెచ్ఎంఓ జగదీష్, నోడల్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరప్ప, డాక్టంర ముల్లాజబీన్‌లతో సమీక్ష నిర్వహించారు. గడివేముల ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జిల్లాస్థాయి అదికారుల సమక్షంలో జరగనున్నదని వారు తెలిపారు.



## అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలి



**గడివేముల, జనవరి01, ప్రభాతవార్త;**

గత 20 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీలు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆటపాటలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం



**కనకాద్రిపల్లె(కొలిమిగుండ్ల), జనవరి1, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, అయ్యప్పమాలాధారుల ఆధ్వర్యంలో కనకాద్రిపల్లె గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన మెట్లపూజ, పడిపూజ తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పురవీధుల గుండా అయ్యప్పస్వామి పల్లకి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు.

## టంగుటూరి శీనయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు

**బనగానపల్లెరూరల్, జనవరి1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్యకు సోమవారం పలువురు టీడీపీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని అదే విధంగా రానున్న రోజుల్లో మన రాష్ట్రానికి అనేకమైన పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగాలని అలాగే ఈ నూతన సంవత్సరంలో వర్తకులకు వ్యాపారాలు బాగా జరగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నాగేంద్రారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మల్లారెడ్డి, యనకండ్ల ఖాదర్, ఆంధ్రప్రభ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్లపాటి భూపాల్‌యాదవ్, ఆంధ్రప్రభ రూరల్ రఘురామిరెడ్డి, స్వతంత్ర టీవీ రిపోర్టర్ షాషావలి, యాగంటిపల్లె సుధాకర్, ప్రసాద్‌లతోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## దేవుడు చేసిన మేలుకు కృతజ్ఞులుగా ఉండాలి

**– రెవరెండ్ ఆదర్ కోలా విజయరాజు, గుండ్రెడ్డి ఇన్నారెడ్డి**

**ఆదోనిలీగల్, జనవరి01, ప్రభాతవార్త;** గత యేడాది 2023లో మనకు దేవుడు చేసిన ప్రతి మేలుకు గానూ కృతజ్ఞులుగా ఉండాలని కర్నూలు కతోలిక సంఘం గురువులు రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు, గుండ్రెడ్డి ఇన్నారెడ్డిలు అన్నారు. సోమవారం నూతన సంవత్సర వేడుకలను, క్రీస్తు జననం పురస్కరించుకొని 8వ రోజున మరియతల్లి మాతృత్వపు పండగను కొనియాడారు. దైవపు ద్వారా జన్మించిన క్రీస్తుకు యేసు అను నామకరణం చేసిన రోజు అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ దేవుని కృపలేనిదే ఏదీ సాధ్యంకాదన్నారు. ఈ నూతన సంవత్సరం 2024లో నూతనంగా జీవించడానికి మనలో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రంలో కన్యస్త్రీలు, సిస్టర్ సుజనా, మేరీ రాణి, క్రైస్తవులు పాల్గొన్నారు.





కోసిగి, జనవరి 1, ప్రభాతవార్త : ఇటీవల కోసిగి మండలంలోని

# చర్చిలో ఛోరిపై ముందుకు సాగని దర్యాప్తు..

**:-అనుమానితుల పట్ల పోలీసుల ఉదాసీనత..**

**:-ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టేనా..?**

ఐరన్‌గల్ గ్రామంలో ఉన్న సీఎస్ఐ చర్చిలో జరిగిన రూ.10లక్షలు నగదు మాయంపై పోలీసుల దర్యాప్తు ముందుకు సాగడం లేదని తెలుస్తోంది.. గత నెల 27వ తేదిన జరిగిన సంఘటనకు సంబందించి ఇంత వరకు ఎలాంటి నిజానిజాలు తేల్చలేక పోతున్నారు.. ముఖ్యంగా చర్చిలో మాయమైన నగదు విషయంలో అనుమానితులను పోలీసులు గుర్తించినప్పటికి వారిపట్ల ఎందుకో ఉదాసీనత ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది..వేలు, పది వేలు కాదు సుమారు పది లక్షల రూపాయలు కనిపించకుండ పోవడంపై చర్చి పెద్దలు ఆందోళనలు చెందుతున్నప్పటికి దర్యాప్తు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా మారింది.. కాగా ఇంటి దొంగను ఈశ్వరడైన పట్టుతాడా అనే అనుమానాలు పలువురికి తారస పడుతున్నా పోలీసులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తుండడం విశేషం.. అయితే ఛోరికి సంబంధించి అనుమానితులను కాస్తా తీవ్రస్థాయిలో మందలించి దర్యాప్తును సాగిస్తే ఛోరి విషయం బయటకు రావచ్చునని పలువురు అనుకుంటునా ్న పోలీసులు మాత్రం ఎలాంటి దర్యాప్తును కొనసాగించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి..ఇందుకు కారణం తెలుసుకోవాల్సి ఉంది.. అనుమానితులు దళిత వర్గాలకు చెందిన వారు కావడంతో వారిపై పోలీసులు ట్రీట్‌మెంట్ ఇస్తే తమపై ఎస్సీ కేసులు పెట్టే అవకాశం ఉంటుందని పోలీసులు భయపడుతున్నట్లు తెలుస్తోంది.. కానీ ఎక్కడైన అసాంఘీక సంఘటన, లేక పలు ఫ్యాక్షన్‌కు సంబందించినవి జరిగినప్పుడు అనుమానితులను స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేపట్టవచ్చుననే సిద్దాంతాన్ని పోలీసులు మరచిపోయారేమోనని పలువురు చర్చించుకుంటున్నారు... అయితే అనుమానితులను విచారిస్తే నిజానిజాలు బయటకు వస్తాయని కూడా పోలీసులకు తెలిసినప్పటికి చేతులు కట్టుకుని ఉన్నట్లు కనిపిస్తుంది.. కానీ ఇంత పెద్ద మొత్తంలో నగదు మాయం కావడంతో చర్చి పెద్దలకు జ్వరం పట్టుకుంది.. పోలీసులు ఛోరిని ఛేదించకపోతే తామే ఈ డబ్బును చర్చికు సర్దుబాటు చేయాల్సి వస్తుందని, తాము కూలీకి పోతేనే ఇంట్లో గడిచే తమకు ఇన్ని లక్షలు ఎలా తీసుకురావాలని, ఎలా సర్దుబాటు చేయాలని చర్చి పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా పోలీసులు మాయమైన పది లక్షల రూపాయలను గుర్తించేందుకు తమ వంతు కృషి చేసి తమకు న్యాయం చేస్తారని ఐరన్‌గల్ చర్చి పెద్దలు కోరుతున్నారు..

## నెహ్రూనగర్ వైకాపానాయకులు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక



**పగిడ్యాల, జనవరి 1, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు టిడిపి నాయకులు బండి జయరాజు, లోకానందరెడ్డి, హేమసుందరాజుఆధ్వర్యంలో సోమవారం అల్లూరులో నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైకాపా నాయకులకు మాండ్ర శివానందరెడ్డి టిడిపి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైకపాకు చెందిన ప్రముఖ నాయకులు, ఫరూఖ్ భాష, జల్లి శ్రీను,కల్లు నాగన్న, గొల్ల చిన్న లక్ష్మన్న, నరసింహారాజు, త్యాగరాజు, మద్దిలేటి, మదు తోపాటు 10కుటుంబాలు టిడిపిలో చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ వెంకటేశ్వర్లు, అర్లపాడు పెద్ద మద్దిలేటి, పెద్ద తిక్కస్వామి, చాకలి నాగన్న, పాలూరి కృష్ణమూర్తి,చిన్ననర్సింహా, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, చిన్ననర్సింహా, పాలమర్రి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి సేవ



**బనగానపల్లెరూరల్,జనవరి1,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకి నందు ఉంచి అందంగా అలంకరించి తదనంతరం నందిమండపం నందు వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర ్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ,సత్యనారాయణ శర్మ,లోకనాథ్,దేవుడు,రాఘవేంద్ర శర్మ,ఆలయ సిబ్బంది రమే ష్,ప్రసాద్‌లతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాండ్ర,గౌరు



**నందికొట్కూరు,జనవరి 1,ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురష్కారించుకొని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ను నంద్యాల పార్లమెంట్ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరంప్రసాద్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

:-ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం,జనవరి 1,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం నూతన సంవత ్సరం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందు అర్ధరాత్రి గ్రామ దేవతమంచాలమ్మ,శ్రీ రాఘవేంద్రస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సంవత ్సర కాలమంతా నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జీవించాలని కోరారు.అనంతరం కాచాపురం సర్పంచ్ జయమ్మ,శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి నూతన సంవత ్సర సంబరాలు జరుపుకున్నారు.ఎంఎల్ఏకు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు నూతన సంవత ్సర శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,సర్పంచ్ భీమయ్య,ఉప సర్పంచ్ పరమేష్,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఇన్‌చార్జిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

- కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో

వెలుగులు నింపాలి : టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి



**కౌతాళంరూరల్, జనవరి01, ప్రభాతవార్త;** మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, సోదరుడు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డిలను ఎరిగేర గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ మేరకు సోమవారం నూతన సంవత్సరం కావడంతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు కలిసి రావాలని, రైతులు, అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ యేడాది జరగబోయే సార్వత్రిక, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎరిగేర గ్రామ నాయకులు బోయ బసవరాజు, గిడ్డయ్య, సి.హెచ్.రమేష్, గబుగ రామాంజులు, నగేష్, రామాంజులు, వీరేష్, డేఇడ్, స్వామిదాస్, ఐటీడీపీ నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**కొలిమిగుండ్ల,జనవరి1,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి 2024 నూతన సంవత ్సరాన్ని పురస్కరించుకుని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.కొలిమిగుండ్ల మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి బోయ జగన్,గొర్విమానుపల్లె గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,కొలిమిగుండ్ల మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు ఉలవల నరసింహుడు,వాల్మీకి సంఘం మండల ప్రధాన కార్యదర్శి కంబయ్య,కొలిమిగుండ్ల మండలానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రంగస్వామి,పెద్ద గుర్రన్న తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో,పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం - జిల్లా కలెక్టరు



**నందా ్యల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధిః** నూతన సంవత ్సరంలో నంద్యాల జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేద్దామని జిలా ్ల కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత ్సరాన్ని పురష్కరించుకొని సోమవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయ అవరణలో జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య అన్నిశాఖల అన్నిశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు, పండ్లను అందజేసి నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టరేట్ సిబ్బంది ఏర్పాటు చేసిన నూతన సంవత ్సర కేక్‌ను కలెక్టరు కట్‌చేశారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకనుగుణంగా నూతన సంవత ్సరంలో జిల్లా అభివృద్ధికి ప్రజల మెచ్చేరీతిలో సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టరు పేర్కొన్నారు. అదేవిధంగా జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డిని రెవిన్యూ ఇతర శాఖల అధికారులు కలిసి నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జెడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ

- సందడిగా మారిన ఎర్రబోతుల కార్యాలయం



**కొలిమిగుండ్ల,జనవరి1,ప్రభాతవార్త:** 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పెద్దఎత్తున తరలివచ్చి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.దీంతో కొలిమిగుండ్లలోని ఎర్రబోతుల కార్యాలయంలో వైసీపీ కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది.కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డితోపాటు తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్,ఎంపిడివో సాయికృష్ణ,ఏవో ప్రసాదరెడ్డి,వివిధ శాఖల అధికారులు ఎర్రబోతుల పాపిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సత్తిగారి రామిరెడ్డి,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి బిగాల వెంకటసుబ్బ య్య,పెద్దవెంతుర్ల వెంకటేశ్వరరెడ్డి,కామిని తిమ్మారెడ్డి,కామిని గోపాల్‌రెడ్డి,నీలం సంజీవ్ కుమార్‌రెడ్డి,వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

## యస్‌టి మహిళ అకస్మిక మృతి శోకసమ్ముద్రమైన కాలనీ



**కోవెలకుంట్ల, జనవరి 1,ప్రభాతవార్త :** పట్టణంలోని యస్‌టిల అశాకిరణమై కాకిఅక్కమ్మ (70) సోమవారము ఉదయం మృతి చెందగా అ కాలనఅ మొత్త ్ం శోకసముద్రమైంది.ఈమెకు భర్త నాలుగురు కుమారు ఒక కుమార్తె ఉన్నారు. ఈమె కుమార్తెను తమ్ముడు అయిన అన్నదాత ట్రేడర్సు అదినేత అయిన మురళీకి ఇచ్చి వివాహాము చేశారు నాలుగురు కుమారులో ఇద్దరు మృతి చెందగా ఇద్దరు ఉన్నారు. వారిలో కాకి.రమేష్ ప్రముఖంగా వ్యాపారాలు చేస్తున్నారు. అక్కమ్మ గత కొంత కాలంగా దీర్గ కాల వ్యాదితో బాదపడుతూ సోమవారము నూతన సంవత్సరము అరంభములో కన్ను మూశారు.పట్టణమంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటుండగా అ ఇంటి విశాదము నేలకొంది.ఈమె అంత్యక్రియలు మంగళవారము ఉదయము నిర్వహించనున్నట్లు రమేష్ చెప్పారు.

# వడ్లరామాపురం గ్రామం నుంచి కొట్టాలచెరువు వరకు తారురోడ్డు వేస్తా



**ఆత్మకూరు జనవరి1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వడ్లరామాపురం గ్రామం నుంచి కొట్టాలచెరువు మీదుగా పంట పొలాలో వెలసిన లింగమయ్య స్వామి దర్శనం కోసం తారురోడ్డు వేసే విదంగా కృషి చేస్తానన్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో వైసిపి పార్టీనీ వీడి తెలుగుదేశం పార్టీలో 250 కుటుంబాలు చేరికలు కొనసాగాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి చేస్తామని మాటలు చెప్పి రాజకీయం చేస్తున్న నాయకులకు త్వరలోనే బుద్ధి చెపే ్ప రోజులు దగ్గర ఉన్నాయని ధ్వజమెత్తారు. ఎన్నో సంవత్సరాల నుంచి సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు కృష్ణనది లిఫ్టు ఇరిగేషన్ ద్వారా వరద రాజస్వామి ప్రాజెక్టుకు సాగునీరు అందించే విదంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని వివరించారు. నియోజకవర్గ ప్రజల కోసం నా ఊపిరి ఉన్నంత వరకు అండగా నిలుస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. ముఖ్యంగా నియోజకవర్గ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆయన తనయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇష్టానురాజ్యంగా వ్యవహారించి

**: గ్రామంలో 250 కుటుంబాలు పార్టీలో చేరికలు**

**: నా ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా**

**: తప్పుడు మాటాలు మాట్లాడితే వెంటపడి కొడతా**

**: చంద్రబాబు గెలుపుకోసమే ప్రజలు ముందుకు రావాలని పిలుపు**

**: నియోజకవర్గ రైతన్నల కోసం వరదరాజస్వామి ప్రాజెక్టు నుంచి**

**: శాశ్వితంగా సాగునీరు అందిస్తా : మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బనూ ్నరు రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మైనార్టీ జిల్లా నాయకులు కలిముల్లా, రాజేంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, నాగూర్‌ఖాన్, గ్రామ నాయకులు శ్రీరాములు, రంగన్న, లింగస్వామి, సుబ్బన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

